# గన్యా బాధితులకు బాసట

## 'ఈనాడు' శిబిరానికి స్పందన



శిబిర ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న కమిషనరు శివరామకృష్ణ. పక్కన ఉచిత వైద్య పరీక్షలు

బాపట్ల, సెప్టెంబరు 20 (న్యూస్‌టుడే): జ్వరం, కీళ్ళనొప్పులు, వాపులతో బాధపడుతున్న బాపట్ల ప్రజలకు 'ఈనాడు-సుఖీభవ' వైద్య శిబిరం బాసటగా నిలిచింది. బుధవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 400 మందికి నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. **ప్రవాసాంధ్రులకు చెందిన 'స్పందన' ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచితంగా మందులు పంపిణీ జరిగింది.** వేకువజామున ప్రారంభమైన వర్షం మధ్యాహ్నం వరకు కొనసాగినా బాధితులు శిబిరానికి తరలివచ్చారు. శిబిరాన్ని మున్సిపల్ కమిషనరు ఎస్.శివరామకృష్ణ ప్రారంభించి ప్రజలు గన్యా బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజాక్షేమం కోరి 'ఈనాడు' చేస్తున్న సేవలను అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి పలువురు తమ సహకారం అందించారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ కె.రత్నరాజు, కె.సురేష్, యు.హెచ్‌సీ వైద్యులు వెంకటేశ్వరరావు, అశోక్, అప్పికట్ల వైద్యాధికారి ఎ.శ్రావణ్‌బాబు, సుశీలా స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థినులు, స్టాఫ్ నర్సు శివకుమారి, ఏఎన్‌ఎం టి.పద్మావతి, జి.వి.కె.రాణి, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళి, రెడ్‌క్రాస్ బాపట్ల శాఖ, కార్యదర్శి బి.ఎస్.నారాయణభట్టు సహకరించారు. సబ్‌డివిజన్ మలేరియా యూనిట్ ఇన్‌ఛార్జి సాంబయ్య సిబ్బందితో రక్త పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి ఆర్.సురేష్ పర్యవేక్షించారు.



ఉచితంగా మందుల అందజేత